పల్లెల్లో వెల్లివిరుస్తున్న సంక్షేమం

- ఎమ్మెల్యేలు కొండేటి, రాపాక
- పలుచోట్ల 'వై ఏపీ నీడ్స్ జగన్'

మలికిపురం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పల్లెల్లో సంక్షేమం వెల్లివిరుస్తోందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. బుధవారం విశ్వేశ్వరాయపురంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విశ్వేశ్వరాయపురం గ్రామానికి రూ. 23 కోట్ల మేర సంక్షేమ లబ్ధి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అనంతరం గ్రామంలో గడప గడపకూ నిధుల ద్వారా నిర్మాణం చేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ప్రారంభించారు. ఎంపీడీఓ ముత్యం వీరాస్వామినాయుడు, జెడ్పీటీసీ బల్ల ప్రసన్నకుమారి, ఎంపీటీసీ గుబ్బల గౌరి, వైఎస్సార్ సీపీ గ్రామశాఖ అధ్యక్షుడు గుబ్బల సత్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ చింతా రాజబాబు, జిల్లా వ్యవసాయ మండల సభ్యుడు గుబ్బల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు: వైఎస్సార్ సీపీ పాలనలో పాశర్లపూడి-1 సచివాలయానికి రికార్డు స్థాయిలో రూ.22.27 కోట్ల నిధులు కేటాయించామని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు తెలిపారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం పాశర్లపూడిలో జరిగింది. గ్రామ చరిత్రలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఇంత భారీగా నిధులు కేటాయించిన దాఖలాలు లేవన్నారు. ప్రజలు ఇదే తరహా పాలన కోరుకుంటున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి బాసటగా నిలవాలన్న ఆలోచన ప్రజల్లో బలంగా నాటుకుందన్నారు. సెంటర్‌లో ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొనుకు ప్రేమజ్యోతి, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి దుర్గాప్రసాద్, ఎంపీటీసీ అంకాని వీరాంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ యూవీవీ సత్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ జక్కంపూడి వాసు, పార్టీ నేతలు కొమ్ముల రాము తదితరులు పాల్గొన్నారు.


సిరిపల్లిలో పథకాల డిస్ ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

పి.గన్నవరం: వై.కొత్తపల్లి గ్రామంలో మండల జేసీఎస్ కన్వీనర్ దొమ్మేటి దుర్గారావు ఆధ్వర్యంలో బుధవారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ పథకాలను పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల డిజిటల్ బోర్డును, పార్టీ పతాకాన్ని మండల పార్టీ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు తోలేటి బంగారునాయుడు, స్థానిక సర్పంచ్ తోరం వీవీ సత్యనారాయణ, ఎంపీటీసీ కొల్లే సూర్యనారాయణ, పార్టీ నాయకులు కె.పెద్దిరాజు, పి.ఏసు తదితరులు పాల్గొన్నారు.

రాజోలు: గ్రామంలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రభుత్వం అందిస్తుందని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ములికిపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలో అందించిన సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును ప్రదర్శించారు. స్థానిక సెంటర్‌లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌ని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ సర్పంచ్ తాడి సత్యనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టా ఏడుకొండలు, ఎంపీటీసీ చెల్లింగి లక్ష్మీఈశ్వరి, నాయకులు చెల్లింగి చినబాబు, కొప్పాడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లి: సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్ అన్నారు. బుధవారం అయినవిల్లి మండలం వెలువలపల్లి, చింతనలంక గ్రామాల సచివాలయాల పరిధిలోని వెలువలపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ బొంతు మణి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా గ్రామానికి చేసిన మంచిని గణాంకాలతో సహా వివరించేలా సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో విఘ్నేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గుత్తుల నాగబాబు, నేదునూరు సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, ఎంపీటీసీ చల్లాబత్తుల సాయిలక్ష్మి, మట్టపర్తి రామారావు, మద్దింశెట్టి రాము తదితరులు ఉన్నారు.

కొత్తపేట: మండలంలోని బిళ్లకుర్రులో బుధవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ నెల్లి లక్ష్మీపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో అధ్యక్షతన జరిగిన సభలో అముడా చైర్మన్ డేవిడ్‌రాజు, ఎంపీపీ గంగాధరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా పార్టీ పతాకాన్ని డేవిడ్‌రాజు ఆవిష్కరించారు. ఆయా పథకాల వారీగా డిస్‌ప్లే బోర్డును డేవిడ్‌రాజు ఆవిష్కరించారు. అనంతరం వలంటీర్లు, గృహ సారథులకు, లబ్ధిదారులకు ఇచ్చే ప్రశ్నావళి కిట్ బ్యాగులను అందచేశారు. కార్యక్రమంలో అవిడి సర్పంచ్ రెడ్డి చంటి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకర సర్వేశ్వరరావు, పల్లి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.


పాశర్లపూడిలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు


సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

పార్టీ రహితంగా పథకాల అమలు

- సీఎం జగన్‌కే సాధ్యం
- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి
- వానపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం

కొత్తపేట: ప్రజా సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారులు ఏ రాజకీయ పార్టీ అని చూడకుండా, అర్హతను మాత్రమే ప్రామాణికంగా తీసుకున్న సీఎం జగన్ మాత్రమేనని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. వానపల్లిలోని పలు శివారు గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే జగ్గిరెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంట్లో సభ్యులకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వారికి వివరిస్తూ బుక్‌లెట్‌ను అందజేశారు. వీధి వీధినా ఆయనకు ప్రజలు ఘనస్వాగతం పలికారు.

బల్లకట్టు మరమ్మతుకు రూ.91 వేల సాయం

వానపల్లి శివారు మోర్తవారిపేట వద్ద బొబ్బర్లంక-అమలాపురం పంట కాలువపై బల్లకట్టు మరమ్మతుకు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి రూ.91 వేలు అందజేశారు. ఆ గ్రామస్తులు అమలాపురం-రావులపాలెం ప్రధాన రహదారికి, పిల్లలు స్కూలుకు వెళ్లేందుకు పూర్వం నుంచీ బల్లకట్టును ఉపయోగించుకుంటూ వచ్చారు. ఆ బల్లకట్టు పాడైపోయి గత రెండేళ్లుగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఇటీవల జగ్గిరెడ్డి రూ.50 వేలు ఇవ్వగా మరో రూ.41 వేలు అవసరమని చెప్పడంతో ఆ మొత్తం కూడా అందజేశారు. పలువురు వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి 10 వేల లీటర్ల రక్షిత మంచినీటి పథకం మంజూరు కాగా స్థల సేకరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల్లో అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, వానపల్లి దేవస్థానం చైర్మన్ కామిశెట్టి అమ్మన్న, మండల సేవాదళ్ అధ్యక్షుడు గూడపాటి ప్రవీణ్‌కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ సాకా జానకిరామరాజు, బండారు దొరబాబు, దుప్పలపూడి మాధవరావు, ఇసుకపట్ల సునీల్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు వనుము రాంబాబు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.


వానపల్లిలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

కుయుక్తుల్లో కాదు.. సేవల్లో ముందుకు రండి

కొత్తపేట: వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు బలవంతంగా టీడీపీ కండువాలు వేసి రాజకీయ కుయుక్తులకు పాల్పడటం కాకుండా ప్రజా సేవకు ముందుకు రావాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి హితవు పలికారు. ఆలమూరు మండలం బడుగువానిలంకకి చెందిన వైఎస్సార్‌సీపీ వార్డు సభ్యుడు బత్తుల ఆదినారాయణకు టీడీపీ నాయకులు ఆ పార్టీ కండువా వేసి తమ పార్టీలో చేరినట్టు ప్రకటించుకున్నారు. బుధవారం కొత్తపేట మండలం వానపల్లి గడప గడపలో ఉన్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని ఆదినారాయణ వచ్చి కలిశారు. తాను ఆలమూరు కోర్టు పనిపై వెళితే అక్కడ ఒక నాయకుడు టీడీపీ నాయకుల వద్దకు తీసుకువెళ్లి ఆ పార్టీ కండువా వేశారని అంతే తప్ప తాను ఆ పార్టీలో చేరలేదని ఎమ్మెల్యే జగ్గిరెడ్డితో అన్నారు. సీఎం జగన్ ప్రభుత్వ సంక్షేమం, విప్లవాత్మక మార్పు చూసి తట్టుకోలేని ప్రతిపక్ష నాయకులు వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు బలవంతంగా వారి కండువాలు వేసే సంస్కృతికి తెరలేపారని విమర్శించారు. వారెన్ని ప్రయత్నాలు చేసినా ప్రజా మద్దతు వైఎస్సార్‌సీపీకే ఉందని, రేపు మళ్లీ అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జగ్గిరెడ్డి అన్నారు.


వానపల్లిలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని కలిసి వాస్తవ విషయాలు చెబుతున్న ఆదినారాయణ

క్రిస్మస్ కొత్త కాంతులు తీసుకురావాలి

కొత్తపేట: క్రిస్మస్ పర్వదినం, దైవ జనుల క్రిస్మస్ ప్రార్థనలు ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు తీసుకురావాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని కొత్తపేట క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్‌లో బుధవారం పాస్టర్స్ ఐక్య గ్లోరియస్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సీడబ్ల్యుఏ ప్రెసిడెంట్ రెవ పి.సామ్యూల్ జయరాజు అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు ఒక్కరోజే క్రిస్మస్ అయితే రోజూ ఏదో ఒక చర్చికి వెళుతున్న తనకు నెలరోజులూ క్రిస్మస్ అని అన్నారు. పాస్టర్లకు గౌరవ వేతనం కల్పించి గౌరవించి ఇస్తున్నామన్నారు. క్రిస్మస్ కేకును ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, ఇమ్మానుయేలురాజు కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం జగ్గిరెడ్డి, అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఇమ్మానుయేలురాజులను సీడబ్ల్యుఏ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, దైవజనులు పాల్గొన్నారు.


కొత్తపేట ఐక్య క్రిస్మస్ వేడుకలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

ఆలమూరు పోలీసుస్టేషన్ ఆకస్మిక తనిఖీ

ఆలమూరు: స్థానిక మెయిన్‌రోడ్డులోని పోలీసు స్టేషన్‌ను ఏలూరి రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్ కుమార్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్‌తో కలసి వచ్చిన ఆయన రికార్డులన్నింటినీ పరిశీలించారు. క్రైమ్ రేట్, రికవరీని అడిగి తెలుసుకున్నారు. పోలీసుస్టేషన్ వెంబడి హైవే ఉన్నందున రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై ఎల్.శ్రీనునాయక్‌కు సూచించారు.

అనంతరం విడివిడిగా సిబ్బందితో మాట్లాడి ఎదుర్కొంటున్న సమస్యలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటించి నేరప్రవృత్తిని కలిగిన వారిని సన్మార్గంలోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. స్థానిక పోలీస్ వ్యవస్థ, రికార్డుల నిర్వహణపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అడిషనల్ ఎస్పీ ఎస్.ఖాదర్ బాషా, డీఎస్పీ కేవీ రమణ, సీఐ ఎస్.రజనీకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా పోలిపాడ్యమి పూజలు

అంబాజీపేట: కార్తికమాసం చివరి రోజు కావడంతో మండలంలోని ఆలయాలన్నీ బుధవారం తెల్లవారుజాము నుంచి శివనామస్మరణతో మార్మోగాయి. వేకువజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆయా గ్రామాల్లో ఉన్న శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌశికల వద్ద మహిళలు పోటెత్తి కార్తిక దీపాలను వదిలి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అంబాజీపేట, మాచవరం, కె.పెదపూడి పలు గ్రామాల్లో ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

కనులపండువగా పోలి స్వర్గం దీపోత్సవం

మామిడికుదురు: మార్గశిర పాడ్యమిని పురస్కరించుకుని బుధవారం పోలి స్వర్గం దీపోత్సవం కనుల పండువలా జరిగింది. పవిత్ర కార్తికమాసం ముగింపు సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు వైనతేయ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. నదీతీరంలో కార్తిక దీపాలు వెలిగించి వాటికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దీపాలను నదిలో వదిలారు. పోలి స్వర్గం దీపోత్సవం వల్ల సకల పాపాలు తొలగి, సద్గతులు కలుగుతాయని భక్తుల విశ్వాసం. పోలి అనే భక్తురాలు అత్త ఆరళ్లను సైతం లెక్క చేయకుండా మార్గశిర పాడ్యమి రోజున కార్తిక దీపాన్ని వెలిగించడం ద్వారా స్వర్గ ప్రాప్తి పొందిందని పురాణ కథనం. దీనిని ఆచరించిన భక్తులు తెల్లవారు జామున గోదావరి నదిలో స్నానాలు చేసి దీపాలు విడిచారు. వైనతేయ గోదావరి నదీతీరంలోని అప్పనపల్లి, పెదపట్నంలంక, బి.దొడ్డవరం, పాశర్లపూడి తదితర గ్రామాల్లో సందడి నెలకొంది. మిగిలిన గ్రామాలకు చెందిన భక్తులు పంట కాలువల్లో దీపాలు వదిలారు. ఆ అవకాశం కూడా లేని వారు మంచి నీటి బావుల వద్ద దీపాలు వదిలారు. అనంతరం దేవాలయాలను సందర్శించి కార్తిక మాసం ముగింపు పూజల్లో పాల్గొన్నారు.


పెదపట్నంలంక వైనతేయ గోదావరి నదీతీరంలో పూజలు చేస్తున్న భక్తులు

పంట విరామం ప్రకటించాలని రైతుల నిర్ణయం

మామిడికుదురు: దాళ్వా పంట సాగుకు విరామం ప్రకటిస్తూ రైతులు బుధవారం నిర్ణయం తీసుకున్నారు. తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాల వల్ల ఇంత వరకు సార్వా పంట కోత కోయలేదని, దీన్ని ఒబ్బిడి చేసేందుకు మరో 20 రోజులు పడుతుందని తహసీల్దార్ రియాజ్ హుస్సేన్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో దాళ్వా సాగు చేసే అవకాశం లేదన్నారు. మానేపల్లి-2 నాయనమ్మ బోదె ఏరియా పరిధిలో ఉన్న సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో పంట సాగు చేయరాదని మామిడికుదురు, పెదపట్నం, అప్పనపల్లి గ్రామాలకు చెందిన రైతులు నిర్ణయించారు. ఇదే విషయాన్ని రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో చంద్రమౌళి భాస్కరం, కామిశెట్టి సత్యనారాయణమూర్తి, ఓదూరి శ్రీనివాసరావు, బలభద్ర సత్యనారాయణ, గుబ్బల శ్యామలరావు, యనమదల రాజారావు, నక్కా శ్రీను తదితరులు ఉన్నారు.


తహసీల్దార్ రియాజ్ హుస్సేన్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

పంట నష్టం వివరాలు నమోదు చేయాలి

అంబాజీపేట: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంట వివరాలను సక్రమంగా నమోదు చేయాలని తహసీల్దార్ టి.మంగతాయారు, మండల ఏవో సీహెచ్‌డీ విజయ్‌కుమార్ అన్నారు. అంబాజీపేట ఎంపీపీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వీఏఏలు, వీహెచ్‌ఏలకు పంట నష్టం నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, వీఏఏ, వీహెచ్‌ఏలతో టీమ్‌గా ఏర్పాటు చేశామన్నారు. పంట నష్టపోయిన రైతులు అందుబాటులో ఉండి టీమ్‌గా సహకరించాలన్నారు.

ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

పి.గన్నవరం: ప్రధాని మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీవేమా అన్నారు. వికసిత భారత్ సంకల్పయాత్రలో భాగంగా బెల్లంపూడిలో ఉజ్వల్ యోజన పథకం కింద సర్పంచ్ బండి మహాలక్ష్మి అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో అయ్యాజీ వేమా 50 మంది లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ భారతి, మాచవరం భారత్ గ్యాస్ కంపెనీ మేనేజర్ బండి తాతాజీ, బీజేపీ రాష్ట్ర నాయకుడు చీకరమెల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ యర్రాప్రగడ స్వర్ణలత, నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా ప్రభుత్వం

మామిడికుదురు: దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని జెడ్పీటీసీ కఠిరెడ్డి అంజిబాబు పేర్కొన్నారు. మామిడికుదురు ఎమ్మార్సీలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా జరిగిన సమావేశంలో ప్రభుత్వం అందించిన ట్యాబులను అందజేశారు. దివ్యాంగులకు ఇటీవల నిర్వహించిన ఆటల పోటీల్లో ప్రతిభ చూపిన వారికి పతకాలు అందజేశారు. జెడ్పీటీసీ అంజిబాబు మాట్లాడుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భవిత కేంద్రాల ద్వారా నిపుణులతో దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని చెప్పారు. పౌరులతో సమానంగా దివ్యాంగులను కూడా ఆదరించాలన్నారు. సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, ఎంఈఓలు లక్ష్మీనారాయణ, మోకా వెంకన్నబాబు, ఐఈఆర్‌పీలు కె.సుశీల, ఎస్.హిమబిందు, ఐఈడీఎస్ఎస్ జి.కరుణాజీ, దొమ్మేటి దుర్గారావు పాల్గొన్నారు.


దివ్యాంగులకు ట్యాబులు అందజేస్తున్న జెడ్పీటీసీ అంజిబాబు

నైపుణ్యాభివృద్ధితో ఉన్నత భవిష్యత్

కొత్తపేట: సాంకేతిక విద్యలో నైపుణ్యాభివృద్ధి సాధించడం ద్వారా ఉన్నత భవిష్యత్ పొందాలని ఇంటర్మీడియెట్ విద్యాశాఖ జిల్లా అధికారి ఎస్‌వీవీ సత్యనారాయణరెడ్డి విద్యార్థులకు ఉద్బోధించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ ఒకేషనల్ విభాగంలో కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విద్యార్థులు ఆన్ జాబ్ ట్రైనింగ్‌లో భాగంగా స్థానిక వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జేకేసీ విభాగంలో నెల రోజులు శిక్షణ తీసుకుంటున్నారు. ఆ మేరకు ఈ నెల ఒకటి నుంచి శిక్షణ ప్రారంభమైంది. కాగా బుధవారం ఈ శిక్షణ విధానాన్ని ఇంటర్ విద్యాశాఖాధికారి సత్యనారాయణరెడ్డి పరిశీలించి, విద్యార్థుల అనుభవాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రూ.వేలు ఖర్చుపెట్టి తీసుకునే శిక్షణ ఇక్కడ మీకు ఉచితంగా లభిస్తుందన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పెద్దిరాజు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కారెం రవికుమార్, జేకేసీ కోఆర్డినేటర్ డాక్టర్ జి.శ్రీనివాసులు, ఆ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకుడు తనికెళ్ల శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అయోధ్య అక్షతలకు ఘనంగా స్పర్శ పూజ


మామిడికుదురులో అక్షతల స్పర్శ పూజలో పాల్గొన్న భక్తులు

మామిడికుదురు: అయోధ్యలో శ్రీరాముని పూజిత పవిత్ర అక్షతల స్పర్శ పూజ బుధవారం మామిడికుదురులో ఘనంగా జరిగింది. రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఇటీవల అయోధ్య నుంచి తీసుకువచ్చిన అక్షతలకు పసుపు, బియ్యం కలిపి స్పర్శ పూజను వైభవంగా జరిగించారు. భక్తులు శ్రీరామ జయరామ జయజయ రామ అంటూ పూజలు చేశారు. అనంతరం అక్షతలతో నిర్వహించిన గ్రామ దర్శనంలో భక్తులు భారీగా పాల్గొన్నారు. అయోధ్య అక్షతల స్పర్శ పూజలో వినియోగించిన అక్షతలను మండలంలోని 18 గ్రామాలకు పంపిస్తామని మండల ప్రముఖ్ రుద్రా శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో రాజోలు ఆర్ఎస్ఎస్ సంఘచాలక్ మైలవరపు రవిరామ్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు అఖిల్


జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన అఖిల్‌కుమార్

మామిడికుదురు: ఈ నెల 25న ఛత్తీస్‌ఘఢ్‌లో జరగనున్న జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాలకు చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థి చిట్టూరి అఖిల్ కుమార్ ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ డీవీవీ సత్యనారాయణ బుధవారం తెలిపారు. నర్సాపురం జిల్లా పెనుగొండలో ఇటీవల జరిగిన అఖిల భారత అంతర్ విశ్వ విద్యాలయాల బాక్సింగ్ పోటీల్లో అఖిల్‌కుమార్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడన్నారు. తద్వారా జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యాడని చెప్పారు. అఖిల్‌కుమార్‌ను ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు మోకా రంగారావు, పొన్నమండ సుబ్బారావు, గాదరాడ రవిచంద్ర, ముత్యాల నాగమౌళి అభినందించారు.

వివక్షకు తావు లేకుండా సంక్షేమం


కేశవదాసుపాలెంలో మహిళకు బుక్‌లెట్ ఇస్తున్న ఎమ్మెల్యే రాపాక

సఖినేటిపల్లి: రాష్ట్రంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. బుధవారం కేశవదాసుపాలెంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా అందించిన సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే రాపాక వివరించారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని విజయపథంలో నిలపాలని కోరారు. ఎంపీపీ వీరా మల్లిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, యెనుముల నారాయణస్వామి, యెనుముల చిట్టిబాబు, రుద్రరాజు రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

రంగు మారిన ధాన్యాన్నీ కొనుగోలు చేస్తాం

మామిడికుదురు: తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు తడిసి రంగు మారిన, మొలకలు వచ్చిన ధాన్యాన్నీ కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు తెలిపారు. ఆయన బుధవారం పాశర్లపూడి కైకాలపేటలో ముంపుబారిన పడిన పంట పొలాలను, తడిసి రంగు మారిన ధాన్యాన్ని, మొలకలు వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నిబంధనల పేరుతో అధికారులు ధాన్యం కొనడం లేదని రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే వారితో ఫోన్‌లో మాట్లాడి తక్షణం రైతుల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

మోదీ సుపరిపాలనతో పేదరిక నిర్మూలన

ఆలమూరు: రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దేశ వ్యాప్తంగా సుపరిపాలనను అందిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదరిక రహిత సమాజ స్థాపనకు ప్రధాని నరేంద్ర మోదీ విశేష కృషి చేస్తున్నారని బీజేపీ నేతలు పాట్లూరి రామ్మోహన్‌రావు, పాలూరి సత్యానందం అన్నారు. అన్నారు. మండలంలోని చెముడులంక, జొన్నాడ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద బుధవారం వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరిగింది.

సచివాలయాలతో ప్రజల చెంతకే సేవలు

మామిడికుదురు: గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. బి.దొడ్డవరంలో రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అప్పనపల్లి బాలబాలాజీ స్వామిని, అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వరుని ముందుగా దర్శించుకున్నారు. అనంతరం సచివాలయాన్ని ప్రారంభించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వినూత్నమైన పాలన అందిస్తున్నారని కితాబిచ్చారు. ఈ వ్యవస్థ ద్వారా లక్షలాది మంది యువతకు ఉద్యోగాలు కల్పించారని గుర్తు చేశారు. గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ కఠిరెడ్డి అంజిబాబు, సర్పంచ్ చెల్లుబోయిన రామశివసుబ్రహ్మణ్యం, పీఏసీఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్, పార్టీ నేతలు కుసుమ శ్రీధర్, వాకపల్లి వీరాస్వామి, కేదారిశెట్టి మల్లి, కాండ్రేగుల శ్రీనివాస్, తులా గోపాలకృష్ణ పాల్గొన్నారు.

దివ్యాంగుల నైపుణ్యాన్ని గుర్తించాలి

అంబాజీపేట: దివ్యాంగులు ఏదో ఒక రంగంలో నైపుణ్యం కలిగి ఉంటారని అలాంటి వారిని గుర్తించి ప్రోత్సహించాలని ఎంఈఓలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, హెచ్ఎం కె.సాయిరామ్ అన్నారు. మాచవరం భవిత కేంద్రంలో ఐఈఆర్టీలు ఎస్‌కే బేగం, ఎం.ఆశాల ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ దివ్యాంగులైన చిన్నారులను చదువుపై ఆసక్తి చూపించేలా వారిలో చైతన్యం కల్పించాలన్నారు. అంతకుముందు దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి 30 మందికి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వాణి చంద్రకుమారి, హైస్కూల్ స్టాఫ్ సెక్రటరీ వి.సత్యనారాయణ, సీఆర్పీలు, పార్ట్ టైమ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

అంబాజీపేట/రాజోలు/ఆత్రేయపురం: ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ముక్కామల వీఆర్వోపై దాడి చేసిన బండారు మల్లిబాబును కఠినంగా శిక్షించాలని మండల వీఆర్వో, వీఆర్ఏ, సచివాలయ సిబ్బంది డిమాండ్ చేశారు. అంబాజీపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్వోలు, వీఆర్ఏలు, సచివాలయ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి బుధవారం నిరసన వ్యక్తం చేశారు. వీఆర్వోపై దాడి చేయడం హేయమైన చర్యని పేర్కొన్నారు. వీఆర్వోకు న్యాయం చేయాలని, రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ టి.మంగతాయారుకు వివరించారు. అలాగే వీఆర్వోలకు రక్షణ కల్పించాలని కోరుతూ రాజోలు మండల వీఆర్వోల సంఘ నాయకులు బుధవారం తహసీల్దార్ బీఎం ముక్తేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. జిల్లా సంఘ ఉపాధ్యక్షుడు కేవీవీ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు అన్నపూర్ణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆత్రేయపురం మండలంలోనూ ముక్కామల వీఆర్వో పార్థసారథిపై దాడికి నిరసనగా వీఆర్వోల మండల కమిటీ నిరసన తెలిపింది. అనంతరం మండల తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

అంబాజీపేట: సినీనటుడు విక్టరీ వెంకటేష్ పుట్టినరోజు పురస్కరించుకుని మాచవరం బెహరా వారి అగ్రహారంలో వెంకటేష్ అభిమాని కుసుమ వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను ఆయన అభిమానులు బుధవారం పంపిణీ చేశారు. వెంకటేష్ ఫ్యాన్స్ అధ్యక్షుడు బీవీ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పుట్టినరోజు కేకు కట్ చేసి అభిమానులు, విద్యార్థులకు పంచారు. విద్యార్థులకు పుస్తకాలతో పాటు పెన్నులు, పెన్సిల్ అందజేశారు. కార్యక్రమంలో పి.కిరణ్, రాయుడు వెంకటేష్, కె.నాగరాజు, కె.తాతారావు, కుసుమ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన నిరసన

రావులపాలెం: రాష్ట్ర నాయకత్వం పిలుపుతో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు బుధవారం రెండోరోజు స్థానిక ఆర్టీసీ బస్ కాంప్లెక్స్‌లో ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. డిపోల్లోని ఉద్యోగులు మొదటి డ్యూటీ నుంచి ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అలాగే భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎంయూఏ సెక్రటరీ బి.యేసేపు పాల్గొని యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులకు వివరించారు. ఈ నిరసనకు యునైటెడ్ వర్కర్స్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు మద్దతు తెలిపారు.